www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 27 ఫిబ్రవరి 2024
5
తిరుపతి



ర్యాలీగా వస్తున్న సిపిఎం నాయకులు, లబ్ధిదారులు

భరత్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి

- కుప్పంకు నీరు మా హయాంలోనే...
- రూ.535 కోట్లతో మరో రెండు రిజర్వాయర్లు
- శాంతిపురం సభలో సిఎం జగన్మోహన్‌రెడ్డి
- రామకుప్పంలో హంద్రీనీవా జలాలు విడుదల


రామకుప్పంలో హంద్రీనీవా జలాలు విడుదల చేస్తూ..

ప్రజాశక్తి - రామకుప్పం, శాంతిపురం

కొండలు, గుట్టలు దాటుకుని 672 కిలోమీటర్ల మేర శ్రీశైలం ప్రాజెక్టు నుంచి హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా కుప్పం నియోజకవర్గానికి నీళ్లందించే ఈ గొప్ప కార్యక్రమం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాల్సిందేనని సిఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. భరత్‌ను ఎంఎల్‌ఎగా గెలిపిస్తే మంత్రిని చేసి మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈసారి గెలిపిస్తే రూ.535 కోట్లతో మరో రెండు రిజర్వాయర్ల నిర్మాణం చేపడతానన్నారు. కుప్పం నియోజకవర్గంలో సోమవారం రామకుప్పం, శాంతిపురం మండలాల్లో సిఎం జగన్మోహన్‌రెడ్డి పర్యటన సాగింది. మరింత నీటి స్టోరేజి కోసం సాగు, తాగునీటి కష్టాలకు శాశ్వతంగా చెక్‌పెట్టేలా రూ.535 కోట్లతో మరో ఐదువేల ఎకరాలకు సాగునీరు అందించేలా రెండు కొత్త రిజర్వాయర్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రామకుప్పంలో హంద్రీనీవా జలాలను విడుదల చేసిన అనంతరం శాంతిపురంలో గుండుశెట్టిపల్లె వద్ద బహిరంగసభలో ప్రసంగించారు. కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో 6,300 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, 4.02 లక్షల మందికి తాగునీరు అందుతుందన్నారు. చంద్రబాబు హయాంలో కుప్పం బ్రాంచి కెనాల్ నిర్మాణం ప్రారంభదశలో తన వాళ్లకు కాంట్రాక్టులు కట్టబెట్టి అంచనాలు పెంచి తక్కువ డబ్బులు ఖర్చు పెట్టే పనులు మాత్రమే చేసి ఖజానాను దోచుకున్నారన్నారు. కుప్పంలో 87,941 కుటుంబాలు ఉంటే తన 58 నెలల పాలనలో 82,039 కుటుంబాలకు 93.29శాతం ప్రయోజనం అందించామన్నారు. కుప్పం నియోజకవర్గానికి ఎవరివల్ల మేలు జరిగిందో ఆలోచించాలని కోరారు. సొంత నియోజకవర్గమైన చంద్రగిరిలో ప్రజలు ఆయన్ను ఓడిస్తే, కుప్పానికి వచ్చి ధనబలంతో బీసీ సీటును కబ్జా చేసి నియంతలా కొనసాగుతున్నారన్నారు. 35 ఏళ్లు గెలిచిన కుప్పంలో కనీసం ఇల్లు కట్టుకోవాలనే ఆలోచన చంద్రబాబుకు రాకపోవడం దారుణమన్నారు. వంగవీటిరంగాను హత్య చేయించడం వల్లనే కాపులంతా చంద్రబాబును వర్గశత్రువుగా భావిస్తున్నారన్నారని విమర్శించారు. తన హయాంలో కుప్పానికి రెవెన్యూ డివిజన్, మున్సిపాలిటీ, పోలీసు సబ్ డివిజన్ ఇచ్చానన్నారు. ప్రతిపక్ష నాయకుని నియోజకవర్గమని చూడకుండా కుప్పానికి నీళ్లిచ్చి, సంక్షేమ పథకాలు అందించానన్నారు. ప్రతిష్ఠాత్మక వేలూరు మెడికల్ కాలేజీని చిత్తూరుకు రాకుండా అడ్డుకున్నది చంద్రబాబేనని అన్నారు. కుప్పం ప్రజలకు చంద్రబాబు చేసింది సున్నా అన్నారు.

శాంతిపురం బహిరంగసభలో..

కుప్పం నియోజకవర్గానికి నీరందించిందిలా..

కుప్పం బ్రాంచ్ కెనాల్‌లో 68.466 కిమీ వద్ద క్రాస్ రెగ్యులేటర్ (రామకుప్పం మండలం రాజుపేట వద్ద) నుంచి మద్దికుంటచెరువు (2.91 ఎంసీఎఫ్‌టీ), నాగసముద్రం చెరువు (0.25 ఎంసీఎఫ్‌టీ), మనేంద్రం చెరువు (13.78 ఎంసీఎఫ్‌టీ), తొట్లచెరువు (33.02 ఎంసీఎఫ్‌టీ)లకు సీఎం జగన్ కష్ణాజలాలను విడుదల చేశారు. ఆ తర్వాత మిగతా 106 చెరువులకు కష్ణాజలాలను విడుదల చేయడంతో కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో 6,300 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, 4.02 లక్షల మందికి తాగునీరు అందుతుందని జగన్మోహన్ రెడ్డి తెలిపారు.

సిఎంకు ఘన స్వాగతం

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోమవారం ఉదయం అమరావతి నుంచి బయల్దేరి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడనుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో ఉదయం 11.05 గంటలకు రామకుప్పం మండలం రాజుపేట వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు వచ్చారు. డిప్యూటీ సిఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, రాజంపేట, చిత్తూరు ఎంపిలు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, ఎన్.రెడ్డెప్ప, ఎంఎల్‌సిలు భరత్, సిపాయి సుబ్రమణ్యం, జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్‌కుమార్, కలెక్టర్ ఎస్.షన్మోహన్, ఎస్‌పి జాషువా పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.

మరో రెండు రిజర్వాయర్లకు శంకుస్థాపన

గుడిపల్లి మండలంలోని యామగానిపల్లి వద్ద ఓ రిజర్వాయర్‌ను, శాంతిపురం మండలం మాదనపల్లి వద్ద మరో రిజర్వాయర్‌ను రూ.535 కోట్లతో నిర్మించడానికి శంకుస్థాపన చేశారు. వీటి నిర్మాణం పూర్తయితే మరో ఐదువేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. పాలారు ప్రాజెక్టుకు సంబంధించి 0.6 టిఎంసిల కెపాసిటీతో చిన్నపాటి రిజర్వాయర్‌ను రూ.215 కోట్లతో కట్టడానికి పరిపాలనా అనుమతులు ఇచ్చామన్నారు. మళ్లీ సిఎంగా గెలుపొందాక ఈ మూడు ప్రాజెక్టులను పూర్తి చేస్తానన్నారు.

భరత్‌ను గెలిపిస్తే మంత్రిని చేస్తా

ఎంఎల్‌సి భరత్‌ను కుప్పం ఎంఎల్‌ఎగా ఎన్నుకోండి.. ఎంఎల్‌సిగా ఉండే ఎంతో చేశారు. ఎంఎల్‌ఎగా మీరు గెలిపిస్తే తన క్యాబినెట్‌లో మంత్రిని చేస్తానని, తద్వారా కుప్పంకు మరింత అభివృద్ధి, సంక్షేమం చేస్తానన్నారు. రంగురంగుల మానిఫెస్టోలు చూసి మోసపోవద్దని, ప్రతి ఇంటికీ కేజీ బంగారం, బెంజికారు కొనిస్తానంటాడని ఎద్దేవా చేశారు.

సాదర వీడ్కోలు

రేణిగుంట : చిత్తూరు జిల్లా పర్యటన ముగించుకుని రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు లభించింది. సాయంత్రం 4.09 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి తిరుగు ప్రయాణమయ్యారు. కలెక్టర్ లక్ష్మీశ, సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్, ఎస్‌పి మలిక గర్గ్, కమిషనర్ అదితి సింగ్, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ఎంపి గురుమూర్తి, చంద్రగిరి, శ్రీకాళహస్తి ఎంఎల్‌ఎలు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బియ్యపు మధుసూదన్‌రెడ్డి , శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ అంజూరి శ్రీనివాసులు, ఈఓ శ్రీకాళహస్తి నాగేశ్వర్ రావు, ఆర్డీఓ శ్రీకాళహస్తి రవిశంకర్ రెడ్డి ఉన్నారు.

శ్రీకాళహస్తి ఆహ్వానపత్రిక అందిస్తూ..

ముఖ్యమంత్రికి శివరాత్రి ఉత్సవాల ఆహ్వానం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మార్చి మూడో తేదీ నుంచి అంగరంగ వైభవంగా జరగబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. కుప్పం పర్యటన నిమిత్తం సీఎం జగన్ సోమవారం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న ఆలయ అధికారులు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈవో నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సీఎంకు ఆహ్వాన పత్రికలు అందజేసి శివరాత్రి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు.

సిఎం జగన్‌ను కలిసిన వీసీలు, రిజిస్ట్రార్లు

ప్రజాశక్తి - క్యాంపస్శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.భారతి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రజని రేణిగుంట విమానాశ్రయంలో కుప్పం పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి పీఎం ఉష స్కీం కింద 100 కోట్లు మంజూరు అవడం పట్ల యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.భారతిని, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రజనిని ముఖ్యమంత్రి అభినందించారు.

సిఎంను కలిసిన ద్రవిడ వర్సిటీ వీసీ కొలకలూరి మధుజ్యోతి

కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కొలకలూరి మధుజ్యోతి కలిశారు. ద్రావిడ విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యలపై ఆయనకు వివరించారు. విశ్వవిద్యాలయానికి అదనపు బడ్జెట్‌ను కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల గురించి వివరించారు.

చిందేపల్లి వద్దు..మంగళమే కావాలి..

స్థానికంగానే పట్టాలివ్వాలని సిపిఎం ధర్నా

పోలీసుల అత్యుత్సాహంతో ఉద్రిక్తత, అరెస్టు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి శివారు ప్రాంతమైన మంగళం పరిధిలోని పేదలకు ఇచ్చిన జగనన్న ఇంటి పట్టాలకు ఎక్కడో శ్రీకాళహస్తి నియోజకవర్గం చిందేపల్లిలో స్థలాలు వద్దని, స్థానికంగానే చెన్నాయిగుంట సర్వే నెంబర్ 195/2లోని 41 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భూమిలోనే ఇవ్వాలని సిపిఎం ధర్నా నిర్వహించింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఆధ్వర్యంలో మంగళం బీటిఆర్ కాలనీ నుండి ర్యాలీగా బయల్దేరి చిందేపల్లిలో వద్దు...మంగళంలోనే పట్టాలకు స్థలాలను ఇవ్వాలి' అంటూ నినాదాలు చేస్తూ తిరుమల నగర్ పంచాయతీ సదరు సర్వే నెంబర్ గల స్థలం వద్ద నిరసన తెలపడానికి లబ్ధిదారులంతా బయల్దేరారు. వీరిని పోలీసులు అడ్డుకున్నారు. నిరసనకు అనుమతి లేదని, తిరిగి వెళ్లిపోవాలని సిఐ శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. లబ్ధిదారులు ససేమిరా అనడంతో కొంతసేపు తోపులాట చోటు చేసుకుంది. సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు బదులిస్తూ ఎక్కడో సూదుర ప్రాంతమైన చిందెపల్లిలో మంగళంలోని పేద ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వడం భావ్యం కాదని, ఇక్కడే స్థలం ఉన్నా ఎందుకు స్థలాలు లబ్ధిదారులకు ఇవ్వరని ప్రశ్నించారు. సర్వే నెంబర్ 195/2లో గల 41 ఎకరాల భూమిలో అక్రమంగా మట్టి తోలుకొని కోట్లు వెనకేసిన వారిపై చర్యలు తీసుకోలేని వారు, పేద ప్రజల పోరాటాలకు అడ్డుతగులుతారా అని ప్రశ్నించారు. పోలీసులు ఒక్కసారిగా అరెస్ట్ చేయ్యడానికి ప్రయత్నించడంతో కొద్దిసేపు ఉత్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజును లాగడానికి ప్రయత్నించడంతో ఒక్కసారిగా మహిళలు అడ్డుకొని పోలీసుల చర్యను ఖండించారు. సిఐ శ్రీకాంత్ రెడ్డి మహిళలు అని చూడకుండా దురుసుగా వ్యవహరించడంపై సిపిఎం నాయకులు, ఇళ్ళ పట్టాల లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎం నాయకులు లక్ష్మి, జయంతి, రాదాక్రిష్ణ, చల్లా చినవెంకటయ్య, బాదుల్లా, ఇళ్ళ పట్టాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి...

మంగళం తిరుమలనగర్ పంచాయతీలోని తుడా క్వార్టర్స్ వద్ద ఉన్న స్థలంలోనే జగనన్న ఇళ్ళ పట్టాలకు స్థలాలు చూపాలని, ఈ పోరాటంలో అరెస్ట్ చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎం.మాధవకృష్ణ, శ్రామిక మహిళా కన్వీనర్ ఆర్.లక్ష్మి, నగర కమిటీ నాయకురాలు బుజ్జీ, బి.రవి, బి.వెంకటేష్‌లతో సహా 30 మందిని అరెస్టు చేశారు. వీరిని వెంటనే విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస రావు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కాగా సిపిఎం నాయకులను విడుదల చేయాలని కోరుతూ తిరుచానూరు పోలీస్ స్టేషన్ ఎదుట సిపిఎం నగర కార్యదర్శి టి. సుబమణ్యం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.

రైల్వే అభివృద్ధి పనులు వర్చువల్‌గా ప్రారంభం

ప్రజాశక్తి - దొరవారిసత్రం, కుప్పం, యంత్రాంగం

ప్రధాని మోడీ అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 544 రైల్వేస్టేషన్లు, 1500 అండర్ పాస్ వంతెనలను సోమవారం వర్చువల్‌గా ప్రారంభించారు. తిరుపతి జిల్లాలోని పాకాల శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్‌లను రూ 19.07 కోట్ల అంచనా వ్యయంతో పునరాభివద్ధి చేస్తున్నారు.

చెన్నయ్ సదరన్ రైల్వే డివిజన్ డిఆర్ఎం సింగ్ దొరవారి సత్రం మండలంలో మినుమలమూడి, గొల్లపాలెం, దొరవారి సత్రంలలో ఏర్పాటు చేసిన బ్రిడ్జిల నిర్మాణాల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. దొరవారి సత్రం పూలతోట అండర్‌పాస్ బ్రిడ్జి ప్రారంభోత్సవ సభకు మండల అధ్యక్షులు దువ్వూరు గోపాల్‌రెడ్డి, సర్పంచి అనిల్‌కుమార్, డాక్టర్ చైతన్య, ఎంఇఒ కృష్ణయ్య హాజరయ్యారు. బ్రిడ్జి లోపల విద్యుత్ సదుపాయం కల్పించాలని, వర్షాకాలం నీరు చేరకుండా చూడాలని దువ్వూరు గోపాల్‌రెడ్డి రైల్వే ఎఇని కోరారు. ఏకొల్ల ఉన్నత పాఠశాల, కస్తూర్బా గ్రాంధీ విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థినులకు ఎస్‌ఐ తిరుమలరావు ప్రోత్సాహక ప్రశంసాపత్రాలను అందజేశారు.

చిత్తూరు అర్బన్‌లో రైల్వేస్టేషన్ ఆధునీకరణకు రూ.14 కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామని చిత్తూరు అభివృద్ధివేదిక నాయకులు తెలిపారు. ఈ మేరకు సోమవారం గుంతకల్ డివిజన్ అధికారులకు వేదిక కార్యదర్శి చైతన్య, ఉపాధ్యక్షులు ఉదయభాస్కర్‌లు వినతిపత్రం సమర్పించారు. లిఫ్ట్, ఎస్కలేటర్ ఏర్పాటు చేయాలని, పద్మావతి ఎక్స్‌ప్రెస్‌ను చిత్తూరు వరకూ పొడిగించాలని, చిత్తూరు నుంచి కాట్పాడి వరకూ డబ్లింగ్ పనులు వెంటనే చేపట్టాలని కోరారు.

గూడూరు రూరల్ పరిధిలోని దివిపాలెంలో రైల్వేఅండర్‌పాస్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. జీవిఎస్ శంకరయ్య పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. దివిపాలెం సర్పంచి నాగరాజు, రైల్వే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భుజంగన్ పాల్గొన్నారు.

కుప్పంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ ఛైర్మన్, ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. కుప్పం అభివృద్ధికి రైల్వేకీలకమని అన్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి మునిరత్నం పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో రైల్వే స్టేషన్ ను రూ.11.79 కోట్ల వ్యయంతో ఆధునీకరించేందుకు సోమవారం స్థానిక రైల్వే స్టేషన్లో వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆధునీకరణ పనులు పూర్తయితే శ్రీకాళహస్తికి జాతీయ గుర్తింపు వస్తుందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ తెలిపారు." అమత్ స్టేషన్ పథకం" కింద రూ. 7.28 కోట్ల వ్యయంతో పాకాల స్టేషన్‌కుచ రూ 11.79 కోట్ల వ్యయంతో శ్రీ కాళహస్తి రైల్వే స్టేషన్ లను అభివద్ధి చేయనున్నారు.

టిటిడి ఉద్యోగ కార్మికులకు రూ.10కే భోజనం

ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంపు

టిటిడి పాలకమండలి కీలక నిర్ణయాలు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల తిరుపతి దేవస్థానం క్యాంటీన్‌లో పర్మినెంట్ ఉద్యోగులకే కాకుండా, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ రూ.10కే భోజనం అందించేందుకు పాలకమండలి తీర్మానం చేసింది. అలాగే టిటిడిలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 9వేల మంది సొసైటీ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచుతున్నట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. సీఎం జగన్, టీటీడీపై విమర్శలు చేసిన రమణ దీక్షితులను గౌరవ ప్రధాన అర్చకుని ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం తిరుమల అన్నమయ్యభవనంలో జరిగింది. ఇక నుంచి ప్రతి ఏటా ఫిబ్రవరి 24న తిరుపతి ఆవిర్భావ దినోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

రూ.4 కోట్లతో మంగళసూత్రాల తయారీ

నడకదారిలో గాలిగోపురం, ఆంజనేయస్వామి ఆలయం వద్ద నిత్య సంకీర్తన అర్చన కార్యక్రమాలు నిర్వహించాలని టీటీడీ పాలక మండలి నిర్ణయించింది. తాళ్లపాకలో అన్నమయ్య కళామందిరం నిర్మాణం చేపట్టనున్నారు. తిరుమల పెద్ద జీయర్‌స్వామి అనుమతితో ద్వారపాలకులు జయవిజయలకు బంగారు తాపడం చేయాలని పాలకమండలి నిర్ణయించింది. రూ.4 కోట్లతో మంగళసూత్రల తయారీకి నాలుగు ప్రముఖ బంగారు వ్యాపార సంస్థలకు టెండర్లకు అప్పగించనున్నారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయానికి విద్యుత్ అలంకరణలకు బోర్డు ఆమోదం తెలిపింది. కార్పొరేషన్‌లోని అటవీశాఖ కార్మికులను తిరిగి సొసైటీలో చేర్చి జీతాలు పెంచాలని నిర్ణయించారు. పాదిరేడులోని ఉద్యోగుల ఇంటి స్థలాల లేఅవుట్ అభివద్ధికి రూ.8.16 కోట్లు తుడాకు చెల్లించాలని నిర్ణయించారు. రూ.3.15 కోట్లతో తిరుమలలో పలుచోట్ల కొత్త మోటార్ పంపుసెట్లు ఏర్పాటు చేయనున్నారు. తిరుమలలో ఎఫ్.ఎం.ఎస్ సేవలకు మరో మూడేళ్లు పొడిగించాలని నిర్ణయించారు.

ఉద్యోగులకు, కార్మికులకు రూ.10కే భోజనం

గోవిందరాజస్వామి ఆలయంలో ఉత్సవవిగ్రహాలకు బంగారుపూత, అలిపిరి, గాలిగోపురం, లక్ష్మీనరసింహస్వామి వద్ద ఉన్న నీటి బావులు ఆధునికీకరణకు బోర్డు అనుమతి తెలిపారు. శ్రీలంకలో శ్రీవారి కల్యాణం నిర్వహించాలని పాలక మండలి నిర్ణయించింది. పెద్ద సంఖ్యలో లడ్డు తయారికీ సూపర్వైజర్ పోస్టుల కోసం ప్రభుత్వానికి లేఖ రాయాలని నిర్ణయించారు. పాపనాశానం వద్ద 682 మోటర్ పంపు సెట్లకు రూ.3.18 కోట్లు కేటాయించనున్నారు. 1700 సంవత్సరాల చరిత్ర ఉన్న తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ ఆలయానికి రూ.50 లక్షలు మంజూరు చేయాలని టీటీడీ బోర్డు నిర్ణయించింది. అలిపిరి , గాలిగోపురం నరసింహ స్వామి ఆలయం వద్ద ఉన్న ముగ్గు బావి ఆధునీకరణ చేపట్టాలని బోర్డు నిర్ణయించింది. ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఏ పెంపునకు నిర్ణయం తీసుకుంది. స్విమ్స్‌లో ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న వారికి ఉచిత వైద్యం అందించాలని పాలక మండలి నిర్ణయించింది. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు క్యాంటీన్‌లో రూ.10కే భోజనం అందించాలని నిర్ణయించింది.

టీటీడీలో వేతనాల పెంపుపై సిఐటియు హర్షం

తిరుమల తిరుపతి దేవస్థానంలో ఏళ్ల తరబడి విధులు నిర్వర్తిస్తూ తీవ్ర వివక్షకు గురవుతున్న వేలాదిమంది కార్మికులకు టీటీడీ పాలకమండలి వేతనాలు పెంచడం పట్ల సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో హర్షం వెలిబుచ్చారు. టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి తాము పలుమార్లు చేసిన విజ్ఞప్తిని దష్టిలో ఉంచుకొని సానుకూల నిర్ణయం చేసినందుకు అభినందనలు తెలియజేశారు. టిటిడి క్యాంటీన్లలో పర్మినెంట్ ఉద్యోగులకే నన్న భావన తొలగించి కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎఫ్ఎంఎస్ కార్మికులకూ భోజన వసతి కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇదే తరహాలో బ్రహ్మోత్సవ బహుమానాన్ని అందరినీ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు.

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను ఈనెల 26 నుంచి మార్చి వరకు నిర్వహిస్తామని జేసీ శుభం బన్సల్ అన్నారు 27న మంగళవారం తిరుపతి గవర్నమెంట్ స్కూల్లో వ్యాసరచన, 28న పిచ్చాటూరులో క్విజ్, 29న పాకాల గవర్నమెంట్ కాలేజీలో పోటీలు జరుగుతాయన్నారు. లీడ్‌బ్యాంక్ మేనేజర్ సుభాష్ పాల్గొన్నారు.

తెలంగాణ సిపిఎం నేతలకు కె.మురళి పరామర్శ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తీవ్ర అనారోగ్యానికి గురై కోలుకున్న తెలంగాణ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను ఖమ్మం జిల్లా తెల్దారుపల్లెలో, రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర అనారోగ్యంతో ఉండి కోలుకుంటున్న సిపిఎం తెలంగాణ రాష్ట్ర నేత హైమావతిని ఖమ్మంలోని వారి స్వగహంలో, తీవ్ర అనారోగ్యానికి గురైన సిపిఎం రాష్ట్ర నేత పి. సోమయ్య సతీమణి సుశీలను సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి పరామర్శించారు. సిపిఎం తెలంగాణ నేత బండి రమేష్ ఉన్నారు

వేతనాలు పెంచాలని

కల్యాణకట్ట క్షురకుల ధర్నా

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

టిటిడి కల్యాణకట్టలో పనిచేస్తున్న క్షురకులకు జీతాలు పెంచాలని, అక్రమంగా తొలగించిన తొమ్మిది మందిని విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ టిటిడి పరిపాలనా భవనం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగింది. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, టిటిడి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు టి.సుబ్రమణ్యం మాట్లాడుతూ టిటిడి పాలకమండలి సమావేశంలో కార్పొరేషన్‌లో కలవని క్షురకులందరికీ 20వేలు వేతనం పెంచారన్నారు. జీతాలు పెంచినందుకు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డికి సిఐటియు తరపున ధన్యవాదాలు తెలిపారు. తొలగించిన తొమ్మిది మందినీ విధుల్లోకి తీసుకుంటామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళికి భూమన కరుణాకర్‌రెడ్డి ఫోన్ ద్వారా తెలిపారన్నారు. టిటిడి పాలకమండలి సభ్యులు యానాదయ్య కల్యాణకట్టలో పనిచేస్తున్న బార్బర్లను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి ముని రాజా, డి పార్థసారథి రెడ్డి, ఎం గంగులప్పా, ఎన్ రఘు, కళ్యాణ కట్ట నాయకులు శ్రీహరి, ప్రసాదుపాల్గొన్నారు.

తిరుమలలో అనర్హులకు అందలం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

వడ్డించేవాడు మనోడైతే ఏ బంతిలో కూర్చున్నా ఇబ్బంది లేదన్నట్లుగా 'పక్కా క మ ర్షి య ల్ ' గా మారిపోయింది తిరుమల తిరుపతి దేవస్థానం. తిరుమల పాపనాశనంలో అనర్హులను అందలమెక్కించారు. సాధారణంగా తిరుమల నమ్ముకున్న స్థానిక పేదలకే షాపులు ఇవ్వాల్సి ఉంది. అయితే అటవీ శాఖ ఒక్కొక్కరి దగ్గర ఐదు లక్షలు లంచం తీసుకుని షాపులకు నవంబర్‌లో లైసెన్స్‌లు ఇచ్చేశారు. తిరుమల తిరుపతి వాసులకు కాకుండా పీలేరు, మదనపల్లి, పుంగనూరు ప్రాంతాలకు చెందిన రాజకీయ పలుకుబడి ఉన్న వారికే షాపులు కేటాయించడం గమనార్హం. అయితే జిల్లాలో కీలకమైన ఓ మంత్రి ఆదేశాల మేరకే ఫారెస్టు అధికారులు పాపనాశనం వద్ద 30-40 మందికి అధికారికంగా లైసెన్స్‌లను ఇచ్చేశారు. వారిలో థమ్సప్, కోకోకోలా, మాజీ, కిన్‌లే, కురకురే, లేస్ ఏజెంట్లయిన సుబ్రమణ్యం, రమణలకు అధికంగా షాపులు కేటాయించారు. ఇదేమని ప్రశ్నిస్తే 'మా ఇష్టం' అన్నట్లుగా అటవీ అధికారుల తీరు ఉంది.

గతంలో శ్రీవారికి 'సంరక్షకులు'గా అటవీ ప్రాంతంలో కొంతమందిని తిరుపతి నుంచి తిరుమలకు తీసుకెళ్లింది. అక్కడే కాపురాలు ఉండేలా చేసి అంగళ్లను కేటాయించారు. స్థానికులకే పెద్దపీట వేస్తూ తిరుమల, ఆకాశగంగ, వేణుగోపాలస్వామి గుడి, అలిపిరి పాదాల మండపం, పాపనాశనం, శిలాతోరణం ప్రాంతాల్లో టిటిడినే వీరికి ఉచితంగా లైసెన్స్‌లు ఇచ్చి తిరుమల అభివృద్ధిలో భాగస్వాములను చేసింది.

డబ్బున్నోడికి పాపనాశనంలో షాపులు

మంత్రి ఆదేశాలతో అటవీశాఖ అత్యుత్సాహం

ఇది ఆనవాయితీగా కొనసాగుతూ వంశపారపర్యంగా వర్తింపజేసింది. తిరుమల ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యాత్రాస్థలం కావడం, కోట్లాది రూపాయలు సమకూరుతుండడంతో తిరుమలలో వ్యాపారానికి గిరాకీ పెరిగింది. హోటళ్లు, బజ్జీలు, టీ అంగళ్లు, టోపీలు, బొమ్మలు, గిల్ట్ నగలు, శ్రీవారి చిత్రపటాలు, ఫొటోస్టూడియోలు, టిఫిన్ అంగళ్లు స్థానికులకే అప్పగించారు. రోజువారీ ఆదాయం వేలల్లో ఉండడంతో తిరుమలలో ఒక్క షాపు సంపాదించుకుంటే నెలకు నాలుగైదు లక్షల సంపాదన వచ్చే స్థాయికి పెరిగింది. దీంతో రాజకీయ నాయకుల కన్ను పడింది. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ అనుచరులు బినామీ పేర్లతో షాపులు పెట్టుకుంటూ అసలైన లబ్ధిదారులను పక్కకు నెట్టేశారు. పాపనాశనం వద్ద ఎపి పరిధిలో ఉన్న ఫారెస్టు శాఖ పరిధిలో 40 షాపుల సంఖ్యను పెంచారు. కొత్త షాపుల్లో ఒక్కరు కూడా స్థానికులు లేరు అందరూ పీలేరు, మదనపల్లి, పుంగనూరు నియోజకవర్గాలకు చెందిన అధికార పార్టీ అనుచరులే ఉన్నారు. జిల్లాలో కీలకమైన మంత్రి అదే శాఖలో ఉండడంతో వీరి పని సునాయాసం అయ్యింది. వారికి సంబంధించిన వారికి గత ఏడాది నవంబర్ 6న రేంజర్ స్థాయిలో షాపులు ఇస్తున్నట్లు కలెక్టర్‌కు నివేదికలు పంపారు. ఈ మేరకు కలెక్టర్ ఓకే చేశారు. స్థానికేతరులకు ఇస్తారేమని స్థానికులు ప్రశ్నించగా ఒక్క షాపుకు ఐదు లక్షలు ఇచ్చి కొనుగోలు చేశామని, తమ ఇష్టమని ఎదురు దాడికి దిగారు. బ్యాగ్రౌండ్ మంత్రే కీలకంగా ఉండడంతో స్థానికులు ఏం చేయలేక వెనకడుగు వేసి మిన్నకుండిపోవడం గమనార్హం.

వ్యవసాయ వర్సిటీ ఒప్పంద సేవకుల వినతి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఒప్పంద సేవలుగా పనిచేస్తున్న వర్కర్లకు కనీస వేతనం పెంచాలని కోరుతూ అగ్రికల్చర్ కళాశాల వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు ఆధ్వర్యంలో డి.ఆర్.ఓకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం లేబర్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ జయ చంద్ర, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి సాయి లక్ష్మి, అప్కాస్ రాష్ట్ర అధ్యక్షుడు చిన్నబాబు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని గత నాలుగు సంవత్సరాల నుంచి పోరాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. యూనివర్సిటీ యాజమాన్యం వారి జీవితాలతో చెలగాటమాడుతోందన్నారు. కాంట్రాక్టు లేబర్‌కు ఏడాదంతా పని చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వరలక్ష్మి , చంద్రమ్మ సుబ్బు ముని లక్ష్మి, రాధా ,గిరిరేవతి, నాగరాజు ,నవీన్, చక్రి పాల్గొన్నారు.

ఘనంగా స్విమ్స్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) 31 వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మహతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్విమ్స్ ను దేశం లోనే అత్యున్నత వైద్య సంస్థగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతాం అన్నారు.

స్విమ్స్ వైద్యులు అందిస్తున్న వైద్య సేవలు అనన్య సామాన్యమైనవని, వైద్య వత్తిలో వారి జీవన అవసరాలకు మించి సంపాదించే శక్తి, సామర్థ్యాలు ఉన్నప్పటికీ, సేవే పరిమావధిగా వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు. విద్యార్థులు కూడా సంపాదనే ధ్యేయంగా కాకుండా సమాజ హితం కోసం సేవలు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగర్ మేయర్ డాక్టర్ శిరీష, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఏఆర్ కుమార్ పాల్గొన్నారు.

'గంగ'నీళ్లు లేక ఎండుతున్న పంటలు

బాధిత రైతులు నిరసన

ప్రజాశక్తి - బాలాయపల్లి : చెరువు నీళ్లు ఇంకిపోయాయి. వరిపంట ఎండుతోంది.. గంగ నీళ్లు ఇవ్వకపోతే ఆత్మహత్యే శరణ్యమని మండలంలోని పిగిలం కొత్తపాలెం గ్రామంలో వెంకటగిరి తెలుగు గంగ కార్యాలయం వద్ద బాధితులు నిరసన తెలిపారు. ఈసందర్భంగా గుండబోయిన గోపాల్ యాదవ్ మాట్లాడుతూ అప్పులు చేసి సాగు చేస్తున్న వరి పంట చేతికి వచ్చే సమయంలో ఎండి పోతోందని తెలిపారు. గంగ నీళ్లు ఇవ్వకపోతే ఆరుగాలం కష్టించి సాగు చేస్తున్న పంట ఎండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాది అంతంత మాత్రం వర్షాలు పడడంతో చెరువులో ఉన్న నీరు మొత్తం ఆవిరైపోయిందని, ప్రతి ఏడాది గంగనీళ్లు వదిలేవారు. ఈ ఏడాది గంగ నీళ్లు వదలక పోతే సుమారు 200 ఎకరాలు వరి పంట ఎండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటను కాపాడుకునేందుకు అందిన చోటల్లా అప్పులు చేస్తున్నామని తెలిపారు. గంగ నీళ్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

ఎస్వీ మెడికల్ కళాశాల మెన్స్ పీజీ హాస్టల్ భవనం ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ఎస్వీ మెడికల్ కళాశాలలో నూతనంగా నిర్మించిన పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ మెన్స్ హాస్టల్ నూతన భవనాన్ని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యార్థులు సాంకేతిక వైద్య విజ్ఞానాన్ని అందుకొని, పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి, నగర మేయర్ డాక్టర్ శిరీష, కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ చంద్రశేఖర్, రుయా ఆసుపత్రి సూపరింటెండెంటు డాక్టర్ రవి ప్రభు, ప్రసూతి ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారథి, వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి -దొరవారిసత్రం: మార్చి3,4,5 తేదీలలో నిర్వహించనున్న పల్స్ పోలియోను విజయవంతం చేయాలని ఆరోగ్య శాఖాధికారులు పేర్కొన్నారు. దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి, హెల్త్ అసిస్టెంట్లకు పల్స్ పోలియోపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సంపూర్ణమ్మ, పిహెచ్ఎన్ పద్మావతి, హెల్త్ సూపర్వైజర్లు గోపి కిరణ్, మైథిలి, ఆరోగ్య సిబ్బంది హాజరయ్యారు.

ఏప్రిల్ 1 నుంచి సీఎన్జీ గ్యాస్ ధర తగ్గింపు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి సిఎన్జి, పిఎన్జి గ్యాస్ ధరలను తగ్గిస్తున్నట్లు ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ ఎండి అభిలేష్ గుప్తా తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సహజ వాయువై అదనపు విలువ ఆధారిత పన్ను (వ్యాట్) తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడంతో, తమ సంస్థ కూడా ధరను తగ్గిస్తోందన్నారు. కిలో గ్యాస్ కు 14 రూపాయలు చొప్పున ధర తగ్గిస్తున్నట్లు వెల్లడించారు. తగ్గింపులను ఏప్రిల్ ఒకటో తేదీ నుండి అమలులోకి తీసుకొస్తామని, గ్యాస్ వినియోగదారులకు ఇది ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు.

రాహు-కేతు పూజల్లో రష్యా భక్తులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో సోమవారం రష్యాకు చెందిన 15 మంది భక్తులు పాల్గొన్నారు. వీరందరూ ప్రత్యేక రాహు-కేతు పూజలు చేసుకున్నారు. రాహు-కేతు పూజల అనంతరం వీరు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

అభివృద్ధికి ఓటు వేయండి: బొజ్జల

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: కొత్తగా ఓటు హక్కును పొందిన యువత తమ మొదటి ఓటును నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే వారికి వేయాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్ రెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం ఆయన కొత్తగా ఓటు హక్కు పొందిన యువతీ యువకులతో సమావేశం అయ్యారు. యువత, నియోజకవర్గ భవిష్యత్తు బాగుండాలంటే రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు.

క్షురకులను పర్మినెంట్ చేయాలి: సుధాకర్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుమల కళ్యాణ కట్టల విధులు నిర్వర్తించే క్షురకులను పర్మినెంట్ చేయాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం తిరుపతి నగర అధ్యక్షులు సుధాకర్ డిమాండ్ చేశారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2011 వ సంవత్సరం నుండి తిరుమల కళ్యాణ కట్టలో పనిచేసే నాయి బ్రాహ్మణులను పర్మినెంట్ చేయాలని టిటిడికి విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్నామని, తిరుమల కళ్యాణ కట్టలో పనిచేసే నాయి బ్రాహ్మణులను పర్మినెంట్ చేయాలని కోరుతూ మంగళవారం నుండి రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నామన్నారు. న్యాయపరమైన ఆత్మయందాలనికి డబ్బులు వసూలు చేశారన్న టీటీడీ బోర్డు సభ్యుడు యానాదయ్య వ్యాఖ్యలను, ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైన్స్ దినోత్సవ పోటీలు

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ సైన్స్ దినోత్సవ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎం.విద్యావతి ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ఎన్ఎస్ఎస్ యూనిట్-22 ద్వారా జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 26న వివిధ పాఠశాలల్లో పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, పోస్టర్ తయారీ పోటీలు నిర్వహించారు. నూతనంగా మంజూరైన ఎన్ఎస్ఎస్ యూనిట్లతో అవకాశం కల్పించిన వైస్‌ఛాన్సలర్ ప్రొ.డి.భారతి, రిజిస్ట్రార్ డా.ఎన్.రజనీలకు ప్రోగ్రాం అధికారి డా.ఆర్.భారతి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మానిటరింగ్ చురుకుగా పాల్గొని పోటీలను విజయవంతంగా నిర్వహించారు. హోం సైన్స్ విభాగాధిపతి డా.పి.బిందు, ఆమె బృందం కార్యకలాపాలకు సహకారం అందించారు. విజేతలను జ్యూరీ కమిటీ నిర్ణయిస్తుంది. ఈ నెల 28న జాతీయ సైన్స్ దినోత్సవం రోజున విశ్వవిద్యాలయంలో బహుమతులు పంపిణీ చేయనున్నారు.

ప్రాథమిక పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని కుక్కంబాకం ప్రాథమిక పాఠశాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోదండరాం ఆధ్వర్యంలో సోమవారం తనిఖీ చేశారు. పాఠ్యాంశాల విద్యార్థుల స్మార్ట్ టీవీలో ప్రత్యాక్షరాలు రాయడం గమనించి వాటిని సుబ్రహ్మణ్యం పరిశీలించి అక్షరాలు బాగా ఉన్నాయని వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రెండు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజకీయ పోరాటాలకు సిద్ధం కావాలి: రాజేంద్ర

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాజకీయ పోరాటాలకు సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర పిలుపు నిచ్చారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర, కో ఇన్ ఛార్జ్ గోపి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై సుప్రీంకోర్టులో విచారణ, భవిష్యత్తు కార్యా చరణపై నిర్వహించే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాలు జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ జరుగుతున్న నేపథ్యంలో వైసిపి ప్రభుత్వం నుంచి న్యాయవాదులను నియమించకుండా మాదిగ ఉప కులాలకు మోసం చేయాలని చూస్తున్నారని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ హాజరు అవుతారని తెలిపారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు పట్టణం లోని నమాజు కట్టలో నివాసముంటున్న పఠాన్ అఫ్జల్ (52) సనత్ నగర్ లో నిర్మాణంలో ఉన్న ఇంటికి సున్నం వేస్తూ సోమవారం విద్యుత్ తీగల తగిలి మృతి చెందారు. మృతుని భార్య షేక్ ఆమినా బేగం, కూతురు జబీనా ఇంటికి పెద్ద దిక్కు చనిపోవడంతో హాస్పిటల్లో వాళ్ల రోదనలు చూసిన పలువురు హృదయాలు చలించారు. భవన నిర్మాణ సంఘ నాయకులు వెంటనే ఆసుపత్రికి చేరుకొని మృతుని భార్య, కుమార్తెను, పరామర్శించారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ సంఘ నాయకులు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని మరణించిన వ్యక్తి కుటుంబానికి న్యాయం చేయాలని, మృతుని కుటుంబానికి యజమాని ఆర్థిక సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సీనియర్ నాయకులు పుట్టా శంకరయ్య, జి. మధు, సిపిఐ నాయకులు జోగి శివకుమార్, సిఐటియు పట్టణ అధ్యక్షులు బి.వి. రమణయ్య కార్యదర్శి ఎస్.సురేష్, మహేష్ సెంటర్ అధ్యక్షులు జలాని బాష, పుల్లాపల్లి సుందరయ్య కాలనీ అధ్యక్షులు బండి అధ్యక్షులు పి. మహేష్, గూడూరు పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఎస్.డి. రఫీ, కార్యదర్శి ఎస్. కరిముల్లా, గౌరవ అధ్యక్షులు ఎస్. టెం శేఖరాచారి, కెవిపిఎస్ నాయకులు అదిపోల ప్రసాద్ పాల్గొన్నారు.

రిషిత రెడ్డి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి- తొట్టంబేడు: తొట్టంబేడు మండలంలోని పిల్ల మేడు, డైవేడు గ్రామాలలో 'ఇంటింటికి మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి సోమవారం ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు గాలి మురళీ నాయుడు, గాలి చలపతి నాయుడు, జడ్పీటీసీ అర్చన దేవి, మునిరాజా నాయుడు, మాజీ జడ్పీటీసీ వెంకటాచలం, బాల కృష్ణ, చంద్రశేఖర్, వెంకటసుబ్బయ్య, కృష్ణయ్య, శ్రీనివాసులు, సురేష్, బాల కృష్ణ, దనంజయులు, గోపాల్, గోవర్ధన్, రమణయ్య, మణి, బూత్ ఇంచార్జ్ బాలకృష్ణ పాల్గొన్నారు.

శ్రీ పద్మావతి ఉమెన్స్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి ఉమెన్స్ డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థినులు అంతర్జాతీయ స్థాయిలో లఘు నాటిక, మైమ్ పోటీలలో ప్రథమ బహుమతులు సాధించారు. అంతర్జాతీయ యూత్ ఫెస్టివల్లో భాగంగా కెఎల్ విశ్వవిద్యాలయం, గుంటూరులో జరిగిన వివిధ పోటీలలో లఘునాటిక విభాగంలో శ్రీ పద్మావతి ఉమెన్స్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థినులు ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈనెల 23, 24వ తేదీలలో జరిగిన ఈ పోటీలలో 'మూఢనమ్మకాలు' అనే అంశంపై విద్యార్థినులు ఈ లఘునాటికను ప్రదర్శించారు. ఈనెల 24, 25వ తేదీలలో విట్ విశ్వవిద్యాలయం, గుంటూరులో జరిగిన మైమ్ పోటీలలో కూడా కళాశాల విద్యార్థినులు ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. ప్రశంసా పత్రాలతో పాటు పదివేల రూపాయల నగదు బహుమతిని అందుకున్నారు. 'పర్యావరణ పరిరక్షణ' అనే అంశంపై వీరు మైమ్ పోటీలలో పాల్గొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో పాల్గొని ప్రథమ బహుమతులు గెలుచుకున్న విద్యార్థినులను ప్రిన్సిపాల్ డాక్టర్ టి నారాయణమ్మ అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే ఇలాంటి పోటీల్లో విద్యార్థినులు పాల్గొనాలన్నారు. వీటి ద్వారా ధైర్యంగా మాట్లాడటం, నాయకత్వ లక్షణాలు

బహుమతులు పొందిన శ్రీపద్మావతి ఉమెన్స్ డిగ్రీ, పీజీ కశాల విద్యార్థినులు

అలవడతాయన్నారు. డాక్టరు పత్తిపాటి వివేక్ ఈ పోటీలకు శిక్షణ ఇచ్చినందుకు అభినందించారు. కళాశాల యూనియన్ ఇంచార్జి డాక్టరు భువనేశ్వరి, హాస్టల్ వార్డెన్ డా.విద్యుల్లత, డా.ఉమారాణి, నాగపద్మ, డా.కృష్ణవేణి, డా. లక్ష్మి విజేతలయిన విద్యార్థినులను ప్రశంసించారు.

రైతులపై కాల్పులు అమానుషం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ దాడులను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ రైతు సంఘాలు, కార్మిక సంఘాల సమన్వయ కమిటీ పిలుపు మేరకు రైతులకు మద్దతుగా వామపక్షాల ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ హర్యానా ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై కాల్పులు జరిపి యువ రైతు మరణానికి కారణమైన హర్యానా పోలీసులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టర్ ఎమ్‌యస్ స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని కోరారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అమలు చేయాలని, సమగ్ర పంటల భీమా అమలు చేయాలని తెలిపారు. నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, కార్మికుల హక్కులను పునరుద్ధరించాలని, రైతులు పండిస్తున్న అన్ని పంటలకు కనీస మద్దతు ధరల చట్టం కేంద్ర ప్రభుత్వం వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు బివిరమణయ్య, కార్యదర్శి యస్ సురేష్, సీపీఐ

వామపక్షాల నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న వామపక్షాల నాయకులు

వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సిహెచ్ ప్రభాకర్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్, ఎస్కే కాలేషా, ఏంబేటి చంద్రయ్య, బి చంద్రయ్య పాల్గొన్నారు.

వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : వైఎస్సార్ నాలుగో విడత ఆసరా చెక్కుల పంపిణీ గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, స్వచ్ఛ ఆంధ్ర చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, వైసిపి సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డికి మహిళలు ఘన స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. వైఎస్సార్ నాలుగో విడత ఆసరాకు సంబంధించి ఐదు కోట్ల ఆరు లక్షల రూపాయల చెక్కును పొదుపు సంఘాలకు అతిథుల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ ఆసరా కింద మహిళా గ్రూపులు వ్యాపారాభివృద్ధికి నగదు అందజేస్తున్నారని,అందరూ కలిసి వ్యాపారాభివృద్ధిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవసేనమ్మ, ఆర్డీవో కిరణ్ కుమార్ , వైసిపి నాయకులు చేవూరి విజయ మోహన్ రెడ్డి, మల్లు విజయ కుమార్ రెడ్డి, బాబు రెడ్డి, రాజారెడ్డి, సురేష్ రెడ్డి, సాయి, పాల్గొన్నారు.

హథీరాంజీ మఠం తాత్కాలిక మహంత్‌గా ఓంప్రకాష్ దాస్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి శ్రీస్వామి హథీరాంజీ మఠం తాత్కాలిక మహంత్‌గా హైకోర్టు ఉత్తర్వుల మేరకు రాష్ట్ర ధార్మిక పరిషత్ ఓం ప్రకాష్ దాస్‌ను నియమించింది. ఈ మేరకు సోమవారం తిరుపతి శ్రీ స్వామి హథీరాంజీ మఠంలో మఠం ఫిట్ పర్సన్ కె.రమేష్ నాయుడు ఓం ప్రకాష్ దాస్‌చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఫిట్ పర్సన్ మాట్లాడుతూ హథీరాంజీ మఠం ఆధ్వర్యంలో జరిగే ధార్మిక కార్యక్రమాల నిర్వహణ కోసం తాత్కాలిక మహంతుగా ఓం ప్రకాష్ దాస్‌ను నియమించిందన్నారు. 12 సంవత్సరాలుగా హథీరాంజీ మఠం ఆలయాల్లో ఓం ప్రకాష్ దాస్ పనిచేస్తున్నారని, తిరుమల శ్రీవారికి ప్రతి రోజు మఠం

ఓం ప్రకాష్‌దాస్‌ను ఆశీర్వదిస్తున్న మఠం సిబ్బంది

నుండి ఇచ్చే నవనీత హారతిని ఇచ్చేవారన్నారు. వీటన్నింటిని ప్రామాణికంగా తీసుకున్న రాష్ట్ర ధార్మిక పరిషత్ 8 మందిలో ఓం ప్రకాష్ దాస్‌ను తాత్కాలిక మహంత్‌గా ఎంపిక చేశారన్నారు. తాత్కాలిక మహంత్ ఓం ప్రకాష్ దాస్ మాట్లాడుతూ మఠం ఆధ్వర్యంలో జరిగే ధార్మిక కార్యక్రమాలను మరింతగా పెంపొందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మఠం ఏఈఓ శ్రీనివాసుల రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు భూములు పంచాలి: సిపిఎం

ప్రజాశక్తి - వెంకటగిరి: పెట్లూరు గ్రామ దళిత గిరిజనుల భూ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం వెంకటగిరి సిఐటియు కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం వెంకటగిరి ఏరియా ఆర్గనైజర్ వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ పెట్లూరు గ్రామంలో దళిత గిరిజనుల ఆక్రమణలో ఉన్న భూముల్ని వారికే పంపిణీ చేసి శాశ్వత హక్కు కల్పించాలని కోరారు. సర్వే నెంబరు ఒకటిలో 238.98 సెంట్లు, సర్వేనెంబర్ 12-1లో 519 ఎకరాల 98 సెంట్లు చొప్పున ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. ఈ ప్రభుత్వ భూములు గిరిజనులకు పంపిణీ చేయాలని కోరారు. గత పదేళ్లుగా గ్రామ దళిత, గిరిజనులు 100 కుటుంబాల వారు చెట్టు పుట్ట కొట్టుకున్నారని, ఫారెస్ట్ వారు అడుగడుగునా అడ్డుపడుతున్నారన్నారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం పోరంబోకు భూమిగా , చెరువు పోరంబోకు భూమిగా, కాలువ పరంబోకు భూమిగా నమోదు అయి ఉన్నాయని తెలిపారు. ఫారెస్ట్ కాకపోయినా ఎస్సీ, ఎస్టీలను భూముల్లోకి వెళ్లనివ్వకుండా అడ్డుకుని ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. ఇదే సర్వే నెంబర్లలో అనేకమందికి పట్టాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. పేదవాడు భూమి అడిగితే మాత్రం ఫారెస్ట్ అని అడ్డు చెప్పడం తగదన్నారు. ఎస్సీ, ఎస్టీలకు, పేదలకు సిపిఎం అండగా ఉండి వారికి భూములు దక్కేవరకు పోరాడుతా మన్నారు. భూమిలేని ఎస్సీ ఎస్టీలు ప్రభుత్వ భూములు ఆక్రమణ చేసుకున్నప్పుడు వారికి రక్షణ కల్పించాలని 1977 లోనే హోం శాఖ, రెవెన్యూ శాఖ వారు జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి పద్మమ్మ మాట్లాడుతూ పెట్లూరు గ్రామ దళిత గిరిజనులకు పోలీసులు, రెవెన్యూ రక్షణ కల్పిస్తూ వారికి ఆ భూములు దక్కేందుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. లేదంటే వారికి భూములు దక్కేవరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు బి గోపాల్, పెట్లూరు గ్రామ వ్యవసాయ, కార్మిక సంఘం నాయకులు రమణయ్య, లోకనాథం, సుబ్బు రామయ్య, రేణుక పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన సింగపూర్ సీనియర్ అధికారులు

ప్రపంచశ్రేణి మౌలిక సదుపాయాలపై ప్రశంస

ప్రజాశక్తి- వరదయ్యపాలెం: సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని ఎంటర్‌ప్రైజ్ సింగపూర్ ఏజెన్సీకి చెందిన తొమ్మిది మంది సీనియర్ అధికారుల ప్రతినిధి బృందం సోమవారం శ్రీసిటీని సందర్శించింది. శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రసిడెంట్ (మార్కెటింగ్) శివశంకర్ వారికి సాదర స్వాగతం పలికి, పారిశ్రామిక నగరం ప్రగతి,

శ్రీసిటీని సందర్శించిన సింగపూర్ సీనియర్ అధికారులు

ప్రత్యేకతలు, ప్రపంచశ్రేణి మౌలిక సదుపాయాలు, వ్యాపారానుకూల పర్యావరణ వ్యవస్థ, ఇక్కడ వ్యాపార వేత్తలకు కలిగే నిర్దిష్ట ప్రయోజనాలు, ప్రోత్సాహకాలను వివరించారు. శ్రీసిటీ మౌలిక సదుపాయాలు, పరిశ్రమల అనుకూల వాతావరణం పట్ల సంతృప్తి చెందిన సింగపూర్ అధికారులు, భారీ పారిశ్రామిక వాడను అభివృద్ధి చేయడం లో శ్రీసిటీ యాజమాన్యం చేపట్టిన కార్యక్రమాలను అభినందించారు. శ్రీసిటీ వాతావరణం తమను ఎంతగానో ఆకట్టుకుందని బృందంలో ఒకరైన ఎలీన్‌లీ పేర్కొన్నారు. శ్రీసిటీలోని అనేక ప్రయోజనాల దృష్ట్యా, ఇక్కడ పరిశ్రమల స్థాపనకు పలు సింగపూర్ కంపెనీలు మొగ్గుచూపు తాయన్న విశ్వాసం వారు వ్యక్తం చేశారు. ఈ పర్యటనపై శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి స్పందిస్తూ, ఈఎస్‌జీ సీనియర్ అధికారులు శ్రీసిటీని సందర్శించడం పట్ల సంతోషం వ్యక్తం చేశా రు. ఈ తరహా పర్యట నలు సింగపూర్, భారత్ ల మధ్య వ్యాపా ర సంబం ధాలను మరింత మెరుగు పరు స్తాయన్నారు. ఈ పర్యటన సింగపూర్ నుండి మరిన్ని పెట్టు బడులు రావడానికి మార్గం సుగమం చేస్తుందన్నారు. శ్రీసిటీ మౌలిక సదుపాయాలను పరిశీలించడం, ఇక్కడ వ్యాపార సామర్థ్యాన్ని అంచనా వేయడం, పెట్టుబడి అవకాశాలను అన్వేషించడం లక్ష్యంగా ఈఎస్‌జీ అధికారుల పర్యటన సాగింది. శ్రీసిటీ అధికారులతో చర్చల సందర్భంగా వివిధ అంశాలపై ప్రశ్నలడిగి వారు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కాగా, సింగపూర్‌కు చెందిన చిన్న మధ్య తరహా, భారీ సంస్థల వ్యాపార వృద్ధికి ఎంటర్‌ప్రైజ్ సింగపూర్ ఉపయోగపడుతుంది. ప్రపంచ వ్యాప్తంగా 35 చోట్ల, భారతదేశంలో ఢిల్లీ, ముంబై, చెన్నైలలో దీని కార్యాలయాలు ఉన్నాయి.

వైద్య విద్యార్థులకు 'ఎథిక్స్ అవేర్‌నెస్'

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ఎస్వీ వైద్య కళాశాల, ఆవరణంలోని ఎస్వీ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల భవనంలో 2019 బ్యాచ్ స్టూడెంట్స్ ఇంటర్నషిప్ ప్రోగ్రాంలో భాగంగా మెడికల్ ఎథిక్స్ అవేర్నెస్‌ను సోమవారం నిర్వహించారు. ఎస్‌వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ పిఏ చంద్ర శేఖరన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మెడికల్ ఎథిక్స్ సభ్యులు, (బీసీ రాయ్ అవార్డు గ్రహీత) డాక్టర్ రాయపు రమేష్ బాబు మాట్లాడుతూ వైద్య వృత్తిలో, పేద రోగులకు, ప్రజలకు, వైద్యం అందించే వాటిలో తీసుకోవాల్సిన ముఖ్య జాగ్రత్తలు వివరించారు. మెరుగైన వైద్యం అందించడంలో వైద్యుల పాత్ర ఎంతో ముఖ్యమైం దని, 2019లో వైద్య విద్యార్థుల బ్యాచ్ భవిష్యత్తులో సంఘంలో మెరుగైన ఉత్తమమైన, వైద్యులుగా మెలగాలని , పాటించాల్సిన నైతిక విలువలు గురించి వైద్య విద్యార్థులకు ఆయన క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్ జి రవి ప్రభు, ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి, డాక్టర్ రాళ్ల ఉమాదేవి, వైద్యులు వైద్య విద్యార్థులు, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

సమాజ సేవకులకు పురస్కారాలు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: నవ సమాజ ఫెడరేషన్ 13వ వార్షికోత్సవ వేడుకలను వ్యవ స్థాపక జాతీయ అధ్యక్షులు నీరుగట్టు నగేష్ ఆధ్వర్యంలో ఎస్‌వి యూనివర్సిటీ శ్రీనివాస ఆడిటోరియంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మావతి మహిళా యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ మమత, పద్మావతి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ నారాయణమ్మ, కస్తూర్బ గాంధీ ట్రస్ట్ చైర్మన్ పిసి రాయల్ చదలవాడ సుచరిత, జ్యోతి ప్రకాష్, మల్లీశ్వరి దాసాజీ, వెంకట చలపతి, కామన్ మెన్ ప్రొటెక్షన్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు కోడివాక చెందు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో 13వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో ప్రముఖులు 13 మందికి అవార్డులను ప్రదానం చేశారు. అవార్డులు తీసుకున్న వారిలో ప్రముఖులు ప్రొఫెసర్ బి వి మురళీధర్ కి రాజనీతి

సమాజ సేవకులను సన్మానిస్తున్న దృశ్యం

ఆచార్య రత్న అవార్డు, ప్రవీణ్ ఇన్స్టిట్యూట్ అఫ్ పారామెడికల్ ఛైర్మన్ వై ప్రవీణ్ కు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలు 100 పైగా బహూకరించి నందుకు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆదర్శ రత్న అవార్డు, విశ్వం విద్యాసంస్థల అధినేత ఎన్ విశ్వనాథ్ రెడ్డికి విద్యా రత్న అవార్డు, డాక్టర్(చిన్ని రాయల్) కి సేవా రత్న అవార్డు, ఉత్తమ విద్యార్థులకు అవార్డ్స్ అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలు, విజయ్ ఉత్తరాది మిమిక్రీ అలరిం చింది. ఈ కార్యక్రమంలో యన్ఎస్ ఎఫ్ నేతలు నందిని , యం రమేష్, కిరణ్ కుమార్ రెడ్డి, నీల విజయ భాస్కర్, జయచంద్ర, నాగార్జున, రాజేష్ రాయల్, సి వైఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జగదీష్, యస్‌వి యూనివర్సిటీ జేఏసీ ఛైర్మన్ బి.మురళి కృష్ణ , భారత్, హరీష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి: ఎంపీపీ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలు తేదీ ఖరారు కాకముందే అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎంపిపి మునివేలమ్మ పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మునివేలమ్మ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు తేదీ ఖరారు కాకముందే అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఎంపీడీవో ప్రసాద్ రావు మాట్లాడుతూ ఎన్నికల కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ఎన్నికల సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు ప్రజా ప్రతినిధులు సహకరించాలన్నారు. జగనన్న ఇళ్ల పనులు పూర్తి చేసేందుకు కృషి చేయాలని తెలి పారు. రామసముద్రం సర్పంచ్ మాట్లాడుతూ రామసముద్రం

మాట్లాడుతున్న ఎంపిపి మునివేలమ్మ

గ్రామాల్లో విద్యుత్ తీగలు కిందనే వే లా డ ు త ు న్నాయని వాటి వల్ల ప్రజలకు ప్రాణా పాయాలు జరిగే అవకాశం ఉందని ఇప్పటి కైనా ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. విద్యుత్ శాఖ ఏఈ మాట్లాడుతూ జగనన్న కాలనీలో కొత్తగా సర్వీస్ కావాలంటే ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా మన్నారు. ఎంఇవో బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ జరగనున్న పదవ తరగతి పరీక్షలు, పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు డెస్కులు ఫ్యాన్లు, విద్యుత్ దీపాలు, తాగునీటి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు మునస్వామి రెడ్డి, విమలమ్మ, సూపరింటెండెంటు వాణి, ఈఓఆర్‌డి శ్రీనివాసులు, ఉద్యానవన శాఖ. ఏవో సౌజన్య పాల్గొన్నారు.

క్రైం న్యూస్

విద్యుత్ షాక్‌తో పెయింటర్ మృతి

- మరొకరికి గాయాలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : విద్యుత్ షాక్‌కు గురై పెయింటర్ మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గూడూరు పట్టణంలోని సనత్ నగర్‌లో ఓ నూతన భవనం వద్ద అబ్జల్ (53) పెయింటు పని చేస్తున్నాడు. ప్రమాదవశాత్తు మిద్దెపై ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లు తగిలి షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. అతనితో పాటు పనిచేస్తున్న అల్లా బక్షు తీవ్రంగా గాయపడ్డాడు. ఇద్దరిని చికిత్స నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, ఒక కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఒకటో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్య

ప్రజాశక్తి-పాకాల: గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన మండలంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. మండలంలోని స్థానిక రైల్వే కళ్యాణ మండపం సమీపంలో గుర్తు తెలియని వ్యక్తిని బండరాయితో తలపై మోది హత్య చేశారు. సోమవారం ఉదయం అటుగా వెళ్లే వ్యక్తులు చూసి పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి పాకాల ఎస్ఐ-2 ఇషాక్ బాషా, రైల్వే పోలీసులు వెళ్లి పరిశీలించారు. మృతుని వయసు సుమారు 30 సంవత్సరాలు ఉంటుందని అంచనా. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పాకాల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో బోల్తా..తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఆటోబోల్తా పడి ప్రమాదం తప్పిన ఘటన స్థానిక ఫైర్ స్టేషన్ సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. వినాయకపురం రోడ్డు నుంచి పుత్తూరు టౌన్‌కి వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మద్యం మత్తులో ఆటో డ్రైవర్ ఓవర్ టేక్ చేయబోయి ఎదురుగా వాహనం రావడంతో సడన్ బ్రేక్ వేయడంతో ఆటో బోల్తా పడింది. ఆటోలో డ్రైవర్ ఒక్కడే ఉండడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఆటో డ్రైవర్ ఎటువంటి గాయాలు లేకుండా ప్రమాదం నుంచి బయటపడ్డాడు. ఆటో డ్రైవర్ పరమేశ్వర మంగళంకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. దీనిపై పోలీసులకు ఎలాంటి సమాచారం అందలేదు.

అభ్యర్థి ఎవరైనా కలిసి పనిచేయాలి: రాంప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : వెంకటగిరి నియోజకవర్గ వైసిపి అభ్యర్థిని ఎవరిని ప్రకటించినా అందరం కలిసి పనిచేయాలని వైసీపీ నాయకులు కలిమిలి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. వల్లివేడులోని నరసింహస్వామి ఆలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ త్వరలోనే మంచి న్యూస్ వింటారని 2019 వైసీపీకి వచ్చిన మెజార్టీ కంటే ఎక్కువ మెజార్టీ 2024 ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా అందరం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, శివారెడ్డి, గురు స్వామి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

టిడిపిలోకి వలసలు

పులివర్తి నాని సమక్షంలో టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి- యర్రావారిపాలెం: మండలంలోని కమళ్ల పంచాయతీ యనుమల వారి పల్లికి చెందిన 50 వైసిపి కుటుంబాలు చంద్రగిరి టిడిపి ఇన్‌ఛార్జి పులివర్తి నాని సమక్షంలో సోమవారం టిడిపిలో చేరారు. 50 కుటుంబా ల సభ్యులకు పులివర్తి నాని కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో పులివర్తి నాని గెలుపు నకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు భరోసా ఇచ్చారు. టిడిపిలో చేరిన వారిలో యనమల నాగార్జున రెడ్డి,తలగంశెట్టి సుబ్రహ్మణ్యం, నాగిశెట్టి సుబ్రహ్మణ్యం, శివయ్య, నాగరాజు, గురుస్వామి, లోకేష్, శివశంకర్, ఈశ్వరయ్య, నరసింహులు వున్నారు.

సీఎంకు మిద్దెల ధన్యవాదాలు

సిఎం జగన్‌కు అభినందనలు తెలుపుతున్న మిద్దెల హరి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తనను ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ గా నియమించి నందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మిద్దెల హరి ధన్యవాదాలు తెలిపారు. సీఎం జగన్ సోమవారం రేణిగుంట విమానా శ్రయంకు రాగా మిద్దెల హరి మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. తన పదవి పట్ల బాధ్యతతో వ్యవహరిస్తానని, వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా శ్రమిస్తానని మిద్దెల తెలిపారు.

ముగిసిన మండల సమావేశం

ప్రజాశక్తి -ఏర్పేడు : మండల కేంద్రమైన ఏర్పేడు ప్రగతి భవనంలో ఎంపీపీ పన్నూరు గీత అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు రకాల సమస్యలపై చర్చించారు. ముఖ్య అతిథులుగా వైస్ ఎంపీపీ జమ్మల శ్రీనివాస్ యాదవ్, ఏర్పేడు మండల తహశీల్దార్ ఉదయ భాస్కర్ రాజు, రీ సర్వే తదితర అంశాలపై చర్చించారు. కదిరి దేవా షణ్ముఖం, ఎంపీడీవో ఏ గిడ్డయ్య, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నేలపాలెం శివయ్య, అధికారులు, వివిధ సంఘాల నాయకులు, సర్పంచులు, ప్రజలు పాలొన్నారు.

టిడిపి కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: మండలంలోని దామలచెరువు జనసేన కార్యాలయం వద్ద ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నాజీర్, పాకాల మండల అధ్యక్షుడు తలారి గురునాథ్ ఆధ్వర్యంలో టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ముస్లింలను చైతన్య పరిచే కరపత్రాన్ని సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షుడు, ఉమ్మడి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని మాట్లాడుతూ ముస్లింల అభివృద్ధి తన బాధ్యత అని, రాబోయే ఎన్నికల్లో ఒక అవకాశం ఇచ్చి తన విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు షఫీ, ఇమామ్ సాహెబ్, పాకాల మండల జనసేన ఉపాధ్యక్షుడు దినేష్ రాయల్, పాకాల మండల ప్రధాన కార్యదర్శి రహంతుల్లా, కార్యదర్శి షాజహాన్, మస్తాన్, జనసేన నాయకులు నౌమూన్, వాసు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE -CUM- JUDICIAL FIRST CLASS MAGISTRATE: PUTTUR
O.S.No.301/2019

Between
Smt. Bodireddy Kumari and another ...**Plaintiffs**

And
Bodireddy Gangakka and others ...**Defendants**

Summon to the Defendant No.10

To
D.10). K.Rathnamma wife of K.Srenivasulu Reddy, Daughter of late B.Krishna Reddy, Residing at Nemallagunta Palli Village, Nuthigunta Post, R.C. Puram Mandal, Tirupati Dist.

Sir
Please Take summon that the Plaintiff filed the above suit for Partition of the suit properties against you and others, but you are intentionally evading to receive the suit summon through court process, if you have got any objection you may appear before this Hon'ble Court at 10-30 A.M. an 27-02-2024 either in person or through an advocate and file your objection, if you fail to do so the matter will be decided exparte.

// by court order//
Cell No.9440934552
Cell No.9440934553
T. KUMARA RAJA,
D.SESHACHALAM,
ADVOCATES/NOTARIES, PUTTUR

IN THE COURT OF Junior Civil Judge :: SATHYAVEDU
O.S.NO. 103/2023

Between:
Saptagiri Grameena Bank, Nagalapuram Branch, Rep. by its Regional Manager ...Plaintiff

AND
1. K. Nagaraju
2. Dasari Sekhar ...Defendants

ప్రకటన

పైదావాలో మొదటి ప్రతివాదియైన తిరుపతి జిల్లా, నాగలాపురం మండలం, యస్.యస్. పురం గ్రామ నివాసి కె.సుబ్బరాజు కుమారుడు కె.నాగరాజు గారికి తెలియజేయడమే మనగా పై దావాను మీ యొక్క హాజరు నిమిత్తమే పై కోర్టు వారు 14.03.2024వ తారీఖునకు వాయిదా వేసి యున్నారు. కావున మీరు 14.03.2024 ఉదయం 10-30గంుులకు పై కోర్టులో స్వయంగా గానీ, అడ్వకేట్ మూలముగా గానీ, హాజరై మీ ఆక్షేపణలను తెలుపకొనవచ్చును. అట్లులేని యెడల పై దావాను మీ పరోక్షము నందు విచారించి తీర్మానము చేయబడును.

ఇట్లు
టి.చంద్రశేఖరన్, బి.ఎ, బి.ఎల్.,
వాది తరపు న్యాయవాది, సత్యవేడు

MATTER FOR PUBLICATION BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT :: CHITTOOR
ARC.No. 144 OF 2019

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Tirupati-2 Rep., by its Legal Officer ...Disputant

AND

N. Ravi Kumar(Died) & others ...Opponents

SUMMONS TO OPPONENTS NO. 5

To
5. N. Saradamba, W/o Late N. Ravi Kumar, residing at D.No. 7-6-282, Mitta Street, Tirupati, Tirupati District.

Madam,
Please take notice that the above case is posted to 16-03-2024 for your appearance. You may appear either in person or through an advocate on **16-03-2024** at **10.30** A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 16-03-2024

Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB.,
ADVOCATE
TIRUPATI